సురుచిలో సందడి చేసిన కామ్నా జర్మలాని

ప్రజాశక్తి-మండపేట

రాజమహేంద్రవరం దానవాయి పేటలోని సురుచి ఫుడ్స్ లో హీరోయిన్ కామ్నా జర్మలానీ శనివారం సందడి చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాజమహేంద్రవరం వచ్చిన ఆమె సురుచిని బ్రాంచ్‌ను సందర్శించగా సురుచి అధినేత పోలిశెట్టి మల్లిబాబు స్వాగతం పలికిసత్కరించి బాహుబలి కాజా, ఆంధ్రా పిండి వంటలను బహూకరించారు.

బాహుబలి కాజాను అందజేస్తున్న మల్లిబాబు

లంక గ్రామాలు విలవిల

ప్రజాశక్తి-రాజోలు

గోదావరి ఉధృతి క్రమంగా పెరుగుతుండటంతో కోనసీమ పరిధిలోని గోదావరి తీర లంక గ్రామాలు ముంపుతో అల్లాడుతున్నాయి. వరద ఉధృతి దృష్ట్యా అధికారులు నాటు పడవల రాకపోకలపై ఆంక్షలు విధించడంతో లంక గ్రామాలకు వెళ్లేవారికి, లంక గ్రామాల నుంచి ఇవతలి తీరానికి వచ్చే వారికి ఇబ్బందులు పెరిగాయి. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. దీంతో గోదావరి తీరంలోని లంక గ్రామాల పరిస్థితి అధ్వానంగా మారింది.

లంకల్లో పంట పొలాలున్న వారు, పాడిపశువులున్నవారు వెళ్లటానికి మార్గం లేక ఇబ్బందులు పడుతున్నారు. సఖినేటిపల్లి మండలం అప్పనిరాములంక వద్ద కాజ్ వే పై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో పెదలంక, అప్పనిరాములంక గ్రామాలకు నిరాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కాజ్ వే వద్ద అధికారులు పడవలు ఏర్పాటు చేయకపోవడంతో లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. ఇక రాజోలు మండలం లో వశిష్ఠ గోదావరి పరవళ్లు తొక్కుతుంది. రాజోలు కాటన్ పార్క్, రాజోలు నూతన పార్క్, కైలాస భూమి, నున్న వారి బాడద, సోంపల్లి పుష్కర రేవు, ఇసుక రిచ్ నీట మునిగాయి. సోంపల్లి నుంచి పశ్చిమ గోదావరి జిల్లా దొడ్డిపట్ల రేవుకు వెళ్లే పడవలను, పంటు ను తాత్కలికంగా నిలిపివేశారు. గోదావరి వెంబడి ఉన్న లంక గ్రామాలు నీట మునగడంతో ప్రజలు భయాందోళన కు గురవుతున్నారు. వరద ఉదతి పెరుగుతుండటంతో రాజోలు, సఖినేటిపల్లి, మలికిపురం మండలాలో బలహీనంగా ఉన్న ఏటిగట్లను ఇసుక బస్తాలతో బలపరిచారు.రాజోలు మద్యలంక లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

వరదనీటిలో రాజోలు కాటన్ పార్క్

మణిపూర్ దమనకాండపై నిరసన

సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-యంత్రాంగం

మణిపూర్ రాష్ట్రం జరుగుతున్న దమనకాండకు సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. శనివారం ఎపిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మణిపూర్ దమనకాండకు ప్రజాసంఘాలు నిరసన తెలిపాయి. వివరాలు ఇవి.

రామచంద్రపురం మణిపూర్ రాష్ట్రం లో మే నెలలో ఆదివాసి మహిళలపై దాడులకు నిరసనగా రామచంద్రపురం పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, కొవ్వొత్తుల ర్యాలీ మానవహారం నిర్వహించారు. రామచంద్రపురం లోని అంబేద్కర్ సెంటర్ నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు సిఐటియు జిల్లా నాయకులు నూకల వెంకట బలరామూర్తి ఆధ్వర్యంలో రామచంద్రపురం, కె.గంగవరం అంగన్‌వాడీ వర్కర్స్ నల్ల దుస్తులు ధరించి మేడిశెట్టి దుర్గ ఆధ్వర్యంలో మహిళలుకొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బలరామూర్తి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో ఎస్‌సి, ఎస్‌టిలకు మైనార్టీ వర్గాలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే దోషులను శిక్షించి ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ వర్గాల రక్షణ చట్టం మరింత బలోపేతంగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. అనంతరము రాజగోపాల్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించినారు. నియోజకవర్గ నలుమూలల నుండి అంగన్వాడి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **మండపేట** మణిపూర్లో అటవీ గిరిజన మహిళలపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి స్థానిక కలువ పువ్వు సెంటర్ నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిందితుతను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సంఘటనపై ఇకనైనా ప్రధానమంత్రి మౌనం వీడాలన్నారు. మణిపూర్ లో శాంతి నెలకొల్పాలన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు. కార్యక్రమంలో సిఐటియు, మున్సిపల్, జమాతే ఇస్లాం, ఎంఆర్‌పిఎస్‌ల రాష్ట్ర నాయకులు రాణి, కుమారి, కొమరపు నరేంద్ర కుమార్, బంగారు కొండ, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ అల్లా, అబిదా సుల్తాన్, దూళి జయరాజు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రామచంద్రపురంలో కొవ్వొత్తుల ర్యాలీ

మండపేటలో నిరసన ప్రదర్శన

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-అమలాపురం

ఎపి సిఎం జగన్ ఈనెల 26న అమలాపురం విచ్చేసి డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ రాయితీనిధులు జమ చేయనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఎంఎల్‌సిలు, రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటనల సమన్వయకర్త తలశిల రఘురాం అధికారులకు సూచించారు. శనివారం స్థానిక పోలీస్ క్వార్టర్స్ నందు ఏర్పాటుచేసిన హెలిపాడ్ ఏర్పాట్లను, స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని ఆయన రాష్ట్ర రవాణా శాఖ పి.విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాలతో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం పర్యటనకు సంబంధించిన ప్రతి ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతూ పర్యటనను విజయవంతం గావించాలని సూచించారు. పర్యటనకు విచ్చేసే వివిఐపీలకు స్థానిక అధికారులు ప్రోటోకాల్ పాటించాలన్నారు. రహదారులు భవనాల శాఖ అధికారులు హెలిప్యాడ గ్యాలరీలు తదితర ఏర్పాటు ముఖ్యమంత్రి పర్యటించే రోడ్లు సభా ప్రాంగణం వద్ద అప్రోచ్ రోడ్లు పక్కాగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ పదక సంచాలకులు సభా ప్రాంగణానికి విచ్చేసే మహి ళలు సభా ప్రాంగణం లో సిట్టింగ్ ఏర్పాట్లు వంటి కనీసవసతులు కల్పించాలని సూచించారు. ట్రాన్స్కో అధికారులు నిరంతరాయంగా ముఖ్యమంత్రి పర్యటన సంబంధించిన సమయం అంతా విద్యుత్ సరఫరాను అందిం చాలన్నారు. జిల్లా యంత్రాంగం స్టేజ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా గ్రామీణ తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం వారు సభా స్థలానికి విచ్చేసే ప్రజలకు తాగునీరు సరఫరా చేయాలని సూచించారు పోలీస్ యంత్రాంగం సభాస్థలికి దూరంగా పార్కింగ్ ప్లేస్ ను కేటాయించి శాంతిభద్రతలు కాపాడడంతోపాటు ట్రాఫిక్ జామ్ కు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ పి. విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీధర్, ఆర్‌డిఒలు ఎం.ముక్కంటి, ఎన్‌ఎస్‌వి బి.వసంత రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న రఘురామ్

ఐద్వా ఆధ్వర్యంలో బస్సు యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జూలై 28 నుంచి ఆగస్టు 9 వరకు జరగబోయే బస్సు యాత్రను జయప్రదం చేయాలంటూ మద్యం మత్తు పదార్థాలను నియంత్రించాలని, హింస లేని సమాజం కోసం చేయి చేయి కలుపుదాం అంటూ శనివారం అమలాపురం స్థానిక సూర్య నగర్ నందు గల కింగ్స్ కాలేజీలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో మహిళలపై నానాటికి హింస అనేక రకాలుగా పెరిగిపోతుందని అందులో భాగంగా మణిపూర్ లో జరిగిన ఘటన చాలా దారుణమైందన్నారు. మండవల్లిలో బాలికపై ప్రభుత్వ హాస్టల్లో అత్యాచారం, మరోవైపు తక్కువ కులం వాడిని ప్రేమించిందని సొంత చెల్లిని తలనరికి పోలీస్ స్టేషన్ లో సరెండర్ ఆవడానికి వెళ్తున్న విషయాలను వినవలసిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. ఇంత దారుణాలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేని పరిస్థితుల్లో ఉన్నాయని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ చర్యలు చేపట్టాలని లేకుంటే ఐద్వా ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కార్యకర్తలు కళాశాల విద్యార్థినిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐద్వా కార్యదర్శి నాగ వరలక్ష్మి

భారత్ చిత్ర పటం వద్ద విద్యార్థులు

ఘనంగా జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు దీప్తి విద్యార్థులు శనివారం జాతీయ జెండా స్వీకరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భారతదేశ చిత్ర పటంలో ఒదిగి జాతీయ పతాకమును సెల్యూట్ చేసి ఆకట్టుకున్నారు. దీప్తి విద్యాసంస్థల కరస్పాండెంట్ డివివి.సత్య నారాయణ, హెచ్‌ఎం యక్కలదేవర నాగన్నబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన వాడపల్లి ఆలయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం యాత్రికులతో కిక్కిరిసింది. రాష్ట్ర నలుమూలలనే కాకుండా ఇతర రాష్ట్రాలను కూడా యాత్రికులు వేల సంఖ్యలో రావడంతో ఒకానొక దశలో ఆలయ ప్రాంగణానికి కిక్కిరిసింది. ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ ఎం.సత్యనారాయణ రాజులు ఏర్పాట్లను పూర్తి చేసి పరివేక్షించారు. వివిధ దర్శనాల ద్వారా రూ.19 లక్షల 11 వేల 443 సమకూరాయి.

కార్టూ'నిజం'

రామచంద్రపురంలో వేగంగా మారుతున్న పరిణామాలు

- జన సమీకరణ చేస్తున్న బోస్ తనయుడు పిల్లి సూర్య ప్రకాష్
- బోస్‌తో పలు పార్టీలు మంతనాలు..?

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసిపిలో వర్గ పోరు బహిర్గతమవుతుంది. రామచంద్రపురం నియోజకవర్గంలో రాజ్యసభ సభ్యుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్‌కు మంత్రిగా పనిచేస్తున్న చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మధ్య వర్గ పోరు మొదలైంది. ఈ నేపథ్యంలో బోస్ అనుచర గణం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి బోస్ తనయుడు సూర్య ప్రకాష్ వైసిపి సీటు ఇవ్వాలని తీర్మానం కూడా చేయడంతో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. విషయంపై పార్టీ అధినాయకత్వం స్పందించి కొంత సయోధ్య కుదిరించినప్పటికీ నివురు గప్పిన నిప్పులా ఉన్న వర్గ పోరు చాప కింద నీరులా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇటీవల మంత్రి అనుచరుడు బోసు అనుచరుడు మున్సిపల్ వైస్ చైర్మన్ కొలమూరు శివాజీ పై దాడి చేయడంతో మరింతగా నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఇదే అదనుగా బోస్ తనయుడు పిల్లి సూర్య ప్రకాష్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి తనకు మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం ముమ్మరంగా చేస్తున్నారు. ఇప్పటికే కె.గంగవరం మండలంలోని పామర్రు, ఆముజూరు, పాణింగపల్లి, కె.గంగవరం, ఎర్ర పోతవరం గ్రామాల్లో పర్యటించి మద్దతు కూడగట్టారు. మరోవైపు స్థానిక మంత్రి వేణుతో తీవ్రంగా విభేదిస్తున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ పార్టీ పట్ల పార్టీ వ్యవహరిస్తున్న తీరు పట్ల అసంతృప్తిగా ఉండటంతో ఆయన పార్టీ నుండి బయటకు వస్తారని వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయనను తమ వైపు తిప్పుకోవాలని టిడిపి, జనసేన పార్టీలు ఆయనతో మంతనాలు జరుగుతున్నట్లు వినికిడి. అయితే ఆయన ఇంతవరకు ఏ నిర్ణయం తీసుకోలేదని వచ్చే నెలలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని ఆయన అభిమానులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా బోసు తనదైన శైలిలో చక్రం తిప్పుతూ తన కుమారుడిని గ్రామస్థాయిలో పర్యటనలు చేయిస్తూ మద్దతు కూడగట్టడంతో తన మొనకలై ఉన్నారు. నియోజకవర్గంలో వేగంగా మారుతున్న పరిస్థితులు ముందు ముందు ఏయే పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది.

గ్రామాల్లో పర్యటిస్తూ మద్దతు కూడగడుతున్న బోస్ తనయుడు పిల్లి సూర్యప్రకాష్

18 మంది హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనుల్లో బిల్లులు అప్లోడ్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన 18 మంది ప్రధానోపాధ్యాయులకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు. కె. గంగవరం మండలంలో నాడు-నేడు పనుల పర్యవేక్షణలో అశ్రద్ధ వహించిన ఇద్దరు ఎంఇఒలకు డిఇఒ ఎం.కమల కుమారి షో కాజ్ నోటీసులను జారీ చేశారు. నాడు-నేడు పనులు పూర్తయిన బిల్లులు అప్లోడ్ చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారో లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు యుటిఎఫ్ నాయకులు డిఇఒతో మాట్లాడినట్లు తెలియజేశారు. తామంతా పై కప్పు బిల్లులు, శానిటరీ బిల్లులు, తలుపుల కోసం పెట్టిన బిల్లులు చాలా ఆలస్యంగా వచ్చాయని బిల్లులకంటే ముందు షోకాజ్ నోటీసులు వస్తున్నాయని వివరించారు. ఏది ఎలా జరిగితే అలాగే లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని డీఈఓ వారిని ఆదేశించారు.

ఎండిఎంలో సంపూర్ణ పోషకాహారం ఉండాలి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకంలో సంపూర్ణ పోషకాహారం ఉండాలని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు అన్నారు. శుక్రవారం ఆయన చెముడులంక ఎస్టివిఎస్ఎన్ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంపిపి పాఠశాల్లో నిర్వహిస్తున్న ఎండిఎం పథకాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ మెనూ అమలుపై ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో పాటు మెనూ తప్పక పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పక ఉండాలని ఆయన సూచించారు. ఆయన వెంట వార్డు సభ్యులు దొండపాటి చంటి తదితరులు ఉన్నారు.

ఎంబిసి కరపత్రాలు విడుదల చేస్తున్న దశ్యం

'ఎంబిసి' కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అయినవిల్లి

టిడిపి బిసి పోరుబాటలో భాగంగా ఎంబిసి కరపత్రాలను అమలాపురం పార్లమెంటరీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి విడుదల చేశారు. అయినవిల్లి మండలం విలస గ్రామానికి చెందిన రాష్ట్ర ఎంబిసి సాధికార సమితి కన్వీనర్ పెండ్రరమేష్ అధ్యక్షతన రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం నివాసం వద్ద ఈ కార్యమం జరిగింది. ఈ సందర్భంగా అనంత కుమారి మాట్లాడుతూ బిసి పోరుబాటకు నా పూర్తి మద్దతుతో పాటు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. టిడిపి బిసిలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ అని, బిసిల అభివద్ధి టిడిపితోనే సాధ్యమని అనంత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి రాష్ట్ర సభ్యుడు ఎడ్లపల్లి తుక్కయ్య, ఎంబిసి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెండ్ర ప్రభు, జిల్లా ఎంబీసీ సాధికార సమితి కన్వీనర్ వాడపల్లి ప్రసాద్, జిల్లా సభ్యులు పెండ్ర ప్రసాద్ బొమ్మన నాగరాజు పెండ్ర రాజు పెండ్ర దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

పారదర్శకంగా బిఎల్‌ఒల సర్వే కొనసాగాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ఆగస్టు 21 వరకు నిర్వహించనున్న ఇంటింటికీ సమగ్ర ఓటరు సర్వే బిఎల్‌ఒలు పారదర్శకంగా కొనసాగాలని తహశీల్దార్ ఐపి.శెట్టి అన్నారు. చెముడులంకలో జరుగుతున్న సర్వేను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, కార్యదర్శి యు.రేణుక, విఆర్వోలు రాంపండు, సుదర్శన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ అన్నారు ఆయన శనివారం లొల్ల లాకులు వద్దద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే అనార్థాల గురించి వివరించి రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు అలాగే పలు వాహనాలను తనిఖీ చేసి రికార్డును పరిశీలించి సరైన ధ్రువపత్రాలు లేని 14 మందికి 1890 రూపాయలు అపరాధ రుసుము విధించారు.

24న ఎస్ఇబి వేలం సమయంలో మార్పు

ప్రజాశక్తి - ఆలమూరు

వివిధ నేరాల్లో పట్టుబడిన 10 వాహనాలకు ఈ నెల 24న ఆలమూరు ఎస్ఇబి స్టేషన్ వద్ద వేలం నిర్వహిస్తారని ఎస్ఈబి సిఐ సిహెచ్.అరుణమ్మ, ఎస్ఐ రాంబాబు తెలిపిన విషయం విదితమే. అనివార్య కారణాల దష్ట్యా అదే రోజున వేలం సమయంలో మార్పు చేశారు. 24న ఉదయం 10గంటలకు జరగాల్సిన వేలం మధ్యాహ్నం 2గంటల నుంచి నిర్వహిస్తామని ఎస్ఇబి ఎస్ఐ రాంబాబు శనివారం తెలిపారు. వివరాలకు మొబైల్ నంబర్లు 9533875753, 9160988844 అని వారు తెలిపారు.

వల్లూరులో జగనన్న సురక్ష

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వల్లూరు లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాసి మీనా కుమారి అధ్యక్షతన జరిగిన సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు రకాల ధ్రువ పత్రాలను అర్హులకు అందజేశారు.

విశాఖ, కృష్ణా జట్లు తలపడుతున్న దృశ్యం

హోరాహోరీగా బాస్కెట్ బాల్ పోటీలు

ప్రజాశక్తి రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్స్ బాల బాలికల ఛాంపియన్ షిప్ బాస్కెట్ బాల్ పోటీలు శనివారం హోరాహోరీగా జరిగాయి. 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్న ఈ పోటీల్లో 13 బాలుర జట్లు, ఏడు బాలికల జట్లు తలబడుతున్నాయని నిర్వాహకులు గన్నమని చక్రవర్తి వివరించారు. శనివారం జరిగిన పోటీల్లో కష్ణాజిల్లా విశాఖపట్నం బాలికల జట్ల మధ్య పోటీ హోరాహోరీగా జరిగింది. శుక్రవారం ప్రారంభమైన బాస్కెట్ బాల్ పోటీలు మూడు రోజులపాటు జరిగి ఆదివారం రాత్రి తో ముగుస్తాయి.

జిల్లా పరిశ్రమల ఎక్స్‌పోర్ట్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితునిగా శ్యామ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్యామ్ జిల్లా పరిశ్రమల ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ అభివద్ధి సంస్థ డైరెక్టర్ గా శ్యామ్ కొనసాగుతున్నారు. ఉత్తర్వులను ఆయన ఎపి ఐడిసి చైర్మన్ బండి పుణ్యవతి చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. జిల్లా ఇండస్ట్రీస్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఇండస్ట్రీస్ డైరెక్టర్, శ్యామ్ సభ్యులుగా ఉంటారు. శ్యామ్ ఎంపిక పట్ల పలువురు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ సతీమణి మృతి

ప్రజాశక్తి-మండపేట

మండపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు వర ప్రకాష్ సతీమణి చుండ్రు సరిత (44) శుక్రవారం రాత్రి మృతి చెందారు. కొంతకాలంగా కాన్సర్ తో ఈమెకు హైదరాబాద్, చైన్నై, బెంగుళూర్ లలోని ఆసుపత్రుల్లో చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమి ంచడంతో రాజమహేంద్రవరం లోని ప్రైవేట్ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స అందిస్తుండగా రాత్రి 9 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. అమెరికాలో చదువుకుంటున్న వీరి కుమారుడు రాజీవ్ కిరిటీ ఇండియా రావాల్సి వుంది. కుమారుడి రాక అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సరిత మృతికి వైష్ణవి విద్యాసంస్థల అధినేత కోనే వీర్రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, బిసి సంఘం నాయకులు కోన సత్యనారాయణ తదితరులు సంతాపం తెలిపారు.

చుండ్రు సరిత(ఫైల్ ఫొటో)

టిడిపి ఆధ్వర్యంలో 'మహాశక్తి చైతన్య రథయాత్ర'

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండంలోని భీమనపల్లిలో శనివారం టిడిపి నాయకురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం మహాశక్తి చైతన్య రథయాత్ర ను ఇంటింటికి నిర్వహించి భవిష్యత్తుకు గ్యారెంటీ,మహాశక్తి పథకాలను వివరించారు.ప్రతి మహిళ చంద్రబాబును ఆశీర్వదించాలంటూ రక్షాబంధనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మీడియా కోఆర్డినేటర్ మాకిరెడ్డి పూర్ణిమ, ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్న కుమారి, మాజీ జెడ్పిటిసి దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు ఆరిగెల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

దాతకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి శాశ్వత నిత్యఅన్నదాన ట్రస్ట్ కు కాకినాడ వాసులు గుంటూరి సురేష్ శ్రీదేవి దంపతులు శనివారం రూ.50,011 విరాళంగా ఇచ్చినట్టు సహాయకమిషనర్ జి.మాధవి తెలిపారు. దాత దంపతులకు ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ, సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మీలు స్వామి వారి చిత్రపటం, ప్రసాదంలు అందచేశారు.

వృద్ధులకు దుస్తుల అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రానికి చెందిన పారిశ్రామిక వేత్త, శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు శనివారం గతంలో ఆయా సంస్థలలో పనిచేసిన వద్ధ కార్మికుల పరిస్థితి సమీక్షించి వారికి నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు సమకూర్చి అందజేశారు. ఈ సందర్భంగా పాపారావును వారు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సన్నవిల్లిలోని ఒక ఇంట్లో జరిగిన చోరీపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. సన్నవిల్లికి చెందిన వానపల్లి దుర్గారావు ఈ నెల 16న ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. శనివారం ఇంటికి తిరిగివచ్చి బీరువా తెరిచి చూడగా బీరువాలో భద్రపరిచిన 18 గ్రాముల బంగారు ఆభరణాలు, 48 తులాల వెండి వాచీ చోరీకి గురైనట్టు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ముక్కామల కాల్వలో లస్కర్ గల్లంతు

ప్రజాశక్తి - అంబాజీపేట

కొత్తపేట నుంచి ముక్కామల లాకులు వద్ద చెత్తను తొలగిస్తుండగా లస్కర్ కుడుపూడి శ్రీనివాసరావు జారిపడి గల్లంతైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సంఘటనా స్థలాన్ని ఇరిగేషన్ ఎఇ నవీన్ కుమార్, తహశీల్దారు మంగాతాయారు, సిఐ ప్రశాంత్ కుమార్, ఎస్ఐ ఎ.చైతన్య కుమార్ పరిశీలించారు. ప్రధాన పంటకాలలో గాలింపు చర్యలు చేపట్టినా మతదేహం లభ్యం కాలేదు. మతదేహం ఆచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

సారా కేసుల్లో పలువురు అరెస్ట్

ప్రజాశక్తి -దేవరపల్లి, జగ్గంపేట

సారా తయారు చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు దేవరపల్లి ఎక్సైజ్ సిఐ సుధ తెలిపారు. ఎస్ఐ తన సిబ్బందితో చేసిన దాడుల్లో నాటు సారాను తయారుచేసే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 40 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారు చేయడానికి ఉపయోగించే 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారున పంట పొలాల్లో నిర్వహిస్తున్న సారా బట్టీపై జగ్గంపేట పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావు, జగ్గంపేట ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ సిబ్బందితో పాల్గొన్నారు. ఈ దాడుల్లో సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. మల్లిసాల గ్రామానికి చెందిన ఒడిబోయిన వినయ్ కృష్ణను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

చంపేస్తామని బెదిరింపుపై కేసు

ప్రజాశక్తి-చాగల్లు

డబ్బుల కోసం బెదిరించిన సంఘటనలో న్యాయస్థానం నుంచి అందిన ఎండార్స్‌మెంట్ రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సిహెచ్.రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మే నెల 19న చాగల్లు మండలంలోని ఎం.శ్రీనివాసురావును హైదరాబాద్‌కు చెందిన పి.సాయి కష్ణ యాదవ్, రామ్ కుమార్, అదే గ్రామానికి చెందిన రామచంద్ర, రంగారావులు డబ్బుల కోసం బెదిరించారు. ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించారని శ్రీనివాసరావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు నుంచి శుక్రవారం అందిన రిపోర్టుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

చెరువులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లి గ్రామ శివారులో చెరువులో పడి యువకుడు మృతి చెందాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోకవరం గ్రామానికి చెందిన చింతల అనిల్ కుమార్ (24) గోకవరం నుంచి గండేపల్లిలో నాలుగు రోజుల నుంచి తాపీ పని నిమిత్తం వస్తున్నాడు. శుక్రవారం యథావిధిగా కూలి పనికి వచ్చి సాయంత్రం సమయంలో బహిర్భూమికి బయటికి వెళ్లి వస్తానని తిరిగి రాలేదు. దీంతో తోటి స్నేహితులు ఆందోళన చెంది వెతకగా గండేపల్లి గ్రామ శివారులో చెరువు వద్ద అతడి బైకును గుర్తించారు. చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం తెల్లవారుజామున మృతదేహం లభ్యం కావడంతో అనిల్ కుమార్ తండ్రి వెంకటరావు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు

ఒక కుటుంబానికి ఒకే పోలింగ్ కేంద్రం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

వివిధ పోలింగ్ బూతుల్లో ఉన్న ఒకే కుటుంబ సభ్యులను ఒకే పోలింగ్ కేంద్రంలోకి చేర్పించాలని ట్రైనీ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశించారు. శనివారం వేట్లపాలెంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సర్వేను ఆర్‌డిఒ జయ సీతారామారావుతో కలిసి ఆయన తనిఖీలు చేశారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలన తీరును తనిఖీ చేశారు. బిఎల్ఒలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్.లక్ష్మీనరసకుమారి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్నూకర్ క్రీడలకు శిక్షణ అవసరం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

బిలియడ్స్ అండ్ స్నూకర్స్ విభాగాల్లో శిక్షణ తరగతులు నిర్వహించాలని అర్జున అవార్డు గ్రహీత అశోక్ శాండిల్య (ముంబయి) కోరారు. స్థానిక టౌన్ హాల్లో నిర్వహిస్తున్న దక్షిణ భారత బిలియడ్స్ అండ్ స్నూకర్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. టౌన్ హాల్ కమిటీ అధ్యక్షులు నానాజి, కార్యదర్శి పాబోలు చిన్నపున్నయ్య, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌విఎస్.రావు శాండిల్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని ముందు తరాలవారికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జి.సత్యన్నారాయణ మూర్తి, జివి.రఘునాథ్, వివి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎం.సూర్యనారాయణ రాజు, ఎస్‌విఎస్.రావు, కార్యదర్శి వి.లచ్చన్న చౌదరి, డివిఎస్.రాజు, హెచ్ఎస్.శర్మ, ఎస్.శ్రీనివాసరావు, సిహెచ్.జ్యోతులరాము పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి

ప్రజాశక్తి-బిక్కవోలు

వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపించాలని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి బేరా వేణమ్మ కోరారు. తొస్సిపూడిలో ఇటీవల జరిగిన మహానాడు సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ లో సింహ భాగం మహిళలకు మహాశక్తి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రతి మహిళలకూ కలుగుతున్న లబ్ధిని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు శేషారత్నం పాల్గొన్నారు.

యానాం వార్తలు

సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న మల్లాడి దంపతులు

వై.వి.సుబ్బారెడ్డికి మల్లాడి ఘన స్వాగతం

ప్రజాశక్తి - యానాం

తూర్పుగోదావరి జిల్లాలో పర్యటనలో భాగంగా యానాం వచ్చిన టిటిడి బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, టిటిడి పాలక మండల సభ్యుడు మల్లాడి కృష్ణారావు శనివారం ఘన స్వాగతం పలికారు. మల్లాడి స్వగృహంలో సుబ్బారెడ్డిని మల్లాడి దంపతులు ఘనంగా సత్కరించారు. సుబ్బారెడ్డి వెంట ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జెడ్‌పిటిసిలు దొమ్మేటి సామ్యూల్ సాగర్, సతీష్ రాజు, సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా అరుల్ ప్రగాశం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల మేరకు నూతన యానాం మున్సిపల్ కమిషనర్‌గా అరుల్ ప్రగాశంను నియమించారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ వర్మ ఆదేశాలు జారీ చేశారు.

నేడు యుడిసి అభ్యర్థులకు రాత పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పాలనాసంస్కరణల విభాగం నిర్వహించనున్న యుడిసి 116 పోస్టులకు సంబంధించి ఆదివారం పుదుచ్చేరి వ్యాప్తంగా 46 వేల మంది పరీక్షకు హాజరు కానున్నారు. పుదుచ్చేరిలో 107 సెంటర్లలో 37602 మంది, కారైకల్ 13 సెంటర్లలో 5148, మాహే 5 సెంటర్లలో 1128, యానాం 8 సెంటర్లలో 2122 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. మొత్తం 133 సెంటర్లలో మూడు వేల మందికి పైగా అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష కొనసాగనుంది.

నిస్వార్థ సేవలకు నిజమైన గుర్తింపు

ప్రజాశక్తి-పెదపూడి

ఉపాధ్యాయులవి నిస్వార్థ సేవలకు నిజమైన గుర్తింపు లభిస్తుందని ఎంపిపి కేతా తులసి అన్నారు. సంపరలోని జెడ్‌పిఉన్నత పాఠశాలలో హెచ్ఎం త్రిమూర్తులు అధ్యక్షతన బదిలీపై వెళుతున్న ఆరుగురు ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సత్కరించారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన ఐదుగురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందన తెలిపారు. ప్రతి ఏడాది ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయ బందం. మొత్తం 20 మంది ఉపాధ్యాయులకు సన్మాన సభ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తులసి, జెడ్‌పిటిసి పేపకాయల వెంకటలక్ష్మి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంఇఒ-1 వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 సివివి.సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.విజయభాస్కర్, తహశీల్దారు టి.సుభాష్, విద్యాకమిటీ చైర్మన్ విమల, మట్టా రామఅయ్యన్న, అద్దంకి బాబులు, ఉపాధ్యాయుడు సమ్మంగి శ్రీరాములు పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామికి రూ.3.08 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శ్రీశంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం వివిధ టిక్కెట్ల ద్వారా రూ.2,27,140, అన్నదాన విరాళాల ద్వారా రూ.73,017, కేశఖండన ద్వారా రూ.8,800 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు దేవస్థానం చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, పాలక మండలి సభ్యులు కుంచే వెంకటరమణ, రాకుర్తి కుమారి, అమలదాసు లక్ష్మి, అడబాల జగ్గారావు, అడపా శివ, పుల్లేటి కుమారి, అర్చకులు పెద్దింటి నారాయణచార్యులు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, సిబ్బంది కృష్ణ పాల్గొన్నారు.

28 వరకూ ప్రత్యేక అవసరాల పిల్లల చేరిక

ప్రజాశక్తి సామర్లకోట రూరల్

ఈ నెల 28వ వరకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య చెప్పారు. స్థానిక తోట గోపాలకృష్ణ మున్సిపల్ హైస్కూల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను చేర్పించారు. ఈ అవకాశాన్ని ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జివివి.ప్రసాద్, బేబీ, నాగేశ్వరి అనిత, పద్మావతి, తోట గోపాలకృష్ణ, హెచ్ఎం శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

ఘనంగా గణితం 'పై' దినోత్సవం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

జూలై 22న ప్రపంచవ్యాప్తంగా గణితం 'పై' విలువ దినోత్సవంగా జరుపుతారని ప్రముఖ గణితావధాని తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్లో పై దినోత్సవం ఘనంగా జరిపారు. విద్యార్థులు గణితంలో పై విలువకు సంబంధించిన పలు ఛార్టులతో ప్రదర్శన నిర్వహించారు. గణిత టీచర్లు కె.అరుణ, డివిఆర్ఎన్.వల్లి, ఎ.శ్రీవల్లి మాట్లాడారు.

మొక్కల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి-కడియం

అజాది కా అమత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జీవిత బీమా సంస్థ (ఎల్.ఐ.సి) ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ బ్రాంచ్ తరపున బ్రాంచ్ మేనేజర్ ఎన్ఎస్ఎస్.శర్మ పర్యవేక్షణలో మండలంలోని వీరవరం ఎంపిపి నెం.1 పాఠశాలలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణంలో మొక్కల పాత్రపై అవగాహన కల్పించారు. మొక్కలు పెంపకం ద్వారా భవిష్యత్తులో ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చన్నారు. విద్యార్థులు తమ పెరుగుదలతో పాటుగా, మొక్కలను పెంచే బాధ్యత తీసుకోవాలని, దీనిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు వరలక్ష్మి, అనిత, ఎల్ఐసి ఏజెంట్స్ కె.సురేష్, డి.వి.సురేష్ పాల్గొన్నారు.

పేదలకు భోజనం ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం

ఆకలితో ఉన్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో మల్లవరం గ్రామానికి చెందిన యూత్ సభ్యులు అమ్మ ఫుడ్ డొనేషన్ సంఘం పేరుతో పలువురు నిరుపేదలకు లకు వారి కడుపు నింపుతున్నారు ఈ సంఘంలో మిరియాల డేవిడ్ స్వామి శివాజీ, కోటిపల్లి చైతన్య, కోటిపల్లి వెంకటేశులు ప్రస్తుతం వారి సొంత డబ్బులతో నిరుపేదలకు భోజనం ప్యాకెట్ పంపిణీ చేస్తున్న డబ్బులు చేసుకున్న సేవలను ఆ గ్రామ నాయకులు పెద్దలు కొంతమంది మేము ఉన్నామంటూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం చాలా సంతోషమని యూత్ సభ్యులు అన్నారు. వారిని ఆదుకోవడమే మా లక్ష్యం అని తెలిపారు తాము చేస్తున్న ఈ కార్యక్రమాలు దాతల ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయా దలచిన వారు 6303361706, 6302784856 ఫోన్ నెంబర్లకు ఫోన్ పే ద్వారా సహాయం చేయవచ్చునని యూత్ సభ్యులు కోరుతున్నాను.

జిల్లాపై సీజనల్ వ్యాధుల పడగ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో సీజనల్ జ్వరాలు, ఇతన ఇన్‌ఫెక్షన్‌లు పడగ విప్పుతున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. దీంతో దోమలు విజృంభించటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వారం రోజులలో ఉమ్మడి జిల్లా కేంద్రాలలోని ప్రభుత్వ ఆస్పత్రులు కిట కిటలాడుతున్నాయి. పల్లెల్లో వైద్య సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవటంతో రోగులు ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దీంతో రక రకాల పరీక్షల పేరుతో ప్రైవేటు ఆస్పత్రుల యాజామాన్యాలు సామాన్యుల జేబులకు చిల్లు పెడుతున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం జ్వరాల నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని ప్రజలతో పాటు ఆరోగ్య శాఖ సిబ్బంది సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు కంటి సంబంధిత ఇన్‌ఫెక్షన్‌లు విజృంభిస్తున్నాయి. ఒకరిని మరొకరికి వేగంగా వ్యాప్తిం చెందటంతో ఒకే కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు ఈ లక్షణాలతో ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నాయి. స్వచ్ఛ భారత్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు కుమ్మరిస్తున్నామంటూ చేస్తున్న ప్రకటనలు నీటి మీద రాతలుగా మిగిలిపోతున్నాయి. పాలనా యంత్రాంగం ఆ దిశగా చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యం చేరువ చేయటంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆకాశాన్నంటుతున్న ధరలు, భారాలు

నిత్యావసర సరుకుల ధరలు కిందకు దిగనంటున్నాయి. కూరగాయల ధరలు సైతం తీసిపోని విధంగా సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. గత 10 రోజులుగా టమోటా కేజీ రూ.120 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. కూరగాయల ధరలు కొండ దిగనంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఆకు కూరలు సైతం అదే బాటలో ఉన్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంపు కారణంగా బిల్లులు రెట్టింపు రావడం వినియోగదారుల్లో విస్మయం వ్యక్తమవుతోంది. ఆర్థికంగా కుదేలైన మధ్య తరగతి, దినసరి కూలీలు, చిరుద్యోగులుకు విద్యుత్ ఛార్జీల పెంపుపై అసహనం వ్యక్తమవుతోంది. విద్యుత్ బిల్లులపై 7 రకాలుగా ఛార్జీలు వేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బియ్యం ధరలకు రెక్కలొచ్చిన విషయం విదితమే. సన్నరకం కేజీ బియ్యం కొనుగోలు చేయాలంటే రూ.60 పై మాటే. ధరలకు నియంత్రణకు పాలనా యంత్రాంగం తీసుకున్న చర్యలు శూన్యమనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. మరో వైపు ప్రజా పంపిణీ ద్వారా ప్రభుత్వం అందించే బియ్యం అందరూ వినియోగించాలంటూ అధికారులు కార్యక్రమాలు నిర్వహించటం విస్మయానికి గురిచేస్తుంది.

వరద గోదావరి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గోదావరి వరదలు పరీవాహక ప్రాంత ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. గతేడాది జూన్ రెండో వారం మొదలుకొని సెప్టెంబరు వరకూ భారీ స్థాయిలో వచ్చిన వరదలు లంక గ్రామాలను రోజుల తరబడి జలదిగ్బంధానికి గురి చేసిన విషయం విదితమే. వరదల అనంతరం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి బలహీనంగా ఉన్న ఏటిగట్ల పటిష్టతకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ హామీలు ఏడాది గడిచినా నీటి మీద రాతలుగా మిగిలిపోయాయి. దీంతో లంక గ్రామాల్లో మళ్లీ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. మరోసారి వరద ఉధృతి పెరగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

క్లోజర్ పనులు చేయక రైతుల ఆందోళన

పంట కాల్వల ఆధునీకరణ పనులను ప్రభుత్వం అటకెక్కించటంతో వర్షపు నీరు పంటపొలాల్లో నిలిచి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుర్రపు డెక్క తొలగింపు పనులకు నిధులు కేటాయించినా నతత్తనడకన పనులు సాగుతున్నాయి. జిల్లాలో 5.54 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ఏడాది జూన్1న సాగు నీరు విడుదల చేశారు. చివరి భూములకు నీరు రాకపోవటంతో జూన్ నెలాఖరు నాటికి రైతులు సాగు ప్రారంభించే అవకాశాలు సన్నగిల్లాయి. ప్రతి ఏటా కాల్వల ఆధునీకరణ పనులు చేయడంతో ఖరీఫ్, రబీ రెండు పంటలకూ చివరి ఆయకట్టు వరకూ సాగునీరందిస్తారు. పంటకాలువలు ఆధునీకరణ, మీడియం, మైనర్ మేజర్ డ్రైన్లలో పూడిక తీత పనులు చేపట్టకపోవటం ప్రభుత్వ చిత్తశుద్ధిని దర్పణం పడుతోంది.

మహాశక్తితో మహిళలకు ఆర్థిక స్వావలంన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మహిళలతో మాట్లాడుతున్న కొండబాబు

మహిళల ఆర్థిక స్వావలంబనకు తెలుగుదేశం ప్రకటించిన మహాశక్తి పథకం ఎంతగానో దోహద పడుతుందని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 37వ డివిజన్‌లో నిర్వహించిన మహాశక్తి ప్రచార కార్యక్రమంలో కొండబాబు పాల్గొని ఓల్డ్ బస్టాండ్, ప్రేజర్‌పేట, కచేరిపేట ప్రాంతాల్లో పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి తొలి మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి కింద అమలు చేయనున్న పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకాలను అర్హత ఉన్న ప్రతి మహిళకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఎస్.కె.రహీమ్, మల్లాడి గంగాధరం, పాలెపు ధర్మారావు, మల్లాడి నూకేష్, కొప్పాడి రాజు, మల్లాడి లోవరాజు, రేవు సురేష్, మల్లాడి వీరబాబు, లంకే మురళి, కొప్పాడి సత్తిరాజు, గేదెల మణి, మాతా వరప్రసాద్, ముమసాని లక్ష్మి, అద్దంకి మంగ, బొమ్మిడి మంగ, సంగాడి సూర్యకాంతం, ఓలేటి సరస్వతి, కాలాడి పద్మ, చిక్కాల సత్యవతి పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరంలోని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంపిపి గొల్లపల్లి బుజ్జి డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేళ్ల క్రితం అట్టహాసంగా ప్రారంభించిన శ్రీ చైతన్య పాఠశాలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ గుర్తింపు లేదన్నారు. 8, 9, 10 తరగతులకు అసలు గుర్తింపు లేకుండా 276 మంది విద్యార్థులను ఎలా జాయిన్ చేసుకున్నారని ఆయన ప్రశ్నించారు. స్కూలు అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.

1, 30 వార్డుల్లో వర్మ పాదయాత్ర

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని 1, 30 వార్డుల్లో మాజీ ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ఎన్.వర్మ శనివారం పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివద్ధి చేసిన కార్యక్రమాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సదర్భంగా వర్మ మాట్లాడుతూ టిడిపి హయాంలో ఈ వార్డులను అభివద్ధి చేశామన్నారు. సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా ఎస్‌సి వార్డులను మొత్తం అభివృద్ధి చేస్తామన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తానే మరలా అభివద్ధి ఉంటుందని ప్రజలందరూ ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్నం భాస్కరరావు, వార్డు నాయకులు అందుగుల సత్తిబాబు, మాజీ కౌన్సిలర్ బోడపాటి పద్మ, కొరుప్రోలు శ్రీను, నల్లా శ్రీను, అల్లవరపు నగేష్, రాయుడు శ్రీను, మసకపల్లి రాజా, వి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

45 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కడియం

బలహీనంగా, వయస్సుకు తగ్గ ఎదుగుదల, బరువు లేకుండా, రక్తహీనతతో ఉన్న 45 మంది చిన్నారులను మండల స్థాయిలో గుర్తించి, బంగారుకొండ పథకానికి ఎంపిక చేశారు. వీరికి కడియం మండల పరిషత్ కార్యాలయం నందు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని తమ వెలుగుబంటి రామచంద్రరావు ట్రస్ట్ ద్వారా చిన్నారులకు అవసరమైన మందులను అందిస్తామని, అన్ని విధాలా చిన్నారులకు ట్రస్ట్ ద్వారా సహకరిస్తామన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు , అంగన్వాడీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కడియం ప్రభుత్వాసుపత్రి చంటిపిల్లల వైద్యులు డాక్టర్ శివశంకర్ చిన్నారులకు పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల మందులను అందజేశారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వి.రాధాకృష్ణ, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మణి జ్యోత్స్న, ఎంఇఒ లజపతిరాయ్, మండల పరిషత్ ఎఒ చంద్రరావు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో నన్నయ విద్యార్థుల పర్యటన

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జువాలజీ మరియు ఆక్వాకల్చర్ విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జీవవైవిధ్యం మరియు పరిరక్షణను అన్వేషించారు. విశ్వవిద్యాలయం నుండి విద్యార్థుల బృందం, అధ్యాపక సభ్యులతో పాటు, జువాలజీ విభాగాధిపతి డా. పి.విజయ నిర్మల, ఆక్వాకల్చర్ విభాగాధిపతి డా. కె. రమణేశ్వరి, డా.కె. సతీష్ కుమార్ ఈయాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రకు జువాలజీ మరియు ఆక్వాకల్చర్ రెండు విభాగాలు నాయకత్వం వహిస్తున్నాయి. అడవుల విలువ మరియు భూమిపై ఉన్న గొప్ప జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో అడవులు పోషించే పాత్ర గురించి విద్యార్థుల అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా యాత్ర సాగిందని డా.పి.విజయనిర్మల తెలిపారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలి

ప్రజాశక్తి-గోకవరం

విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికి తీయడం వారి విజ్ఞానానికి ఉపయోగపడుతుందని కొత్తపల్లి ఆదర్శ కళాశాలల ఛైర్మన్ ప్రగల్లపాటి కనకరాజు అన్నారు. శనివారం కొత్తపల్లి గ్రామంలో ఆదర్శ పబ్లిక్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులు భారతదేశము యొక్క ముఖ్యమైన భౌగోళిక స్వరూపాలు ప్రాజెక్టు తయారు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాలల చైర్మన్ కనకరాజు పాల్గొని తయారుచేసిన ప్రాజెక్టులను తిలకించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాజెక్టు తయారు చేయడం ఆనందంగా ఉందన్నారు.

పట్టాదారులకు రక్షణ కల్పించాలని వినతి

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భీమోల్లో పట్టదారులకు రక్షణ కల్పించాలని దళితులపై దాడి చేసిన కౌలుదారులపై ఎస్‌సి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తాటిపాక మధు కొవ్వూరు డిఎస్‌పికి శనివారం వినతిపత్రం సమర్పించారు. భీమోలు లో నిత్యం పట్టదారులపై దాడులు జరుగుతున్నాయని దాడులు చేస్తున్న కవులు దారుల నుంచి పట్టాదారులకు రక్షణ కల్పించాలని, అలాగే అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పేలా ఇద్దరి మధ్య పరిష్కారం జరిగేలా దృష్టి పెట్టాలని మధు డిఎస్‌పిని కోరారు. అలాగే పట్టదారులపై దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడుతున్న కౌలుదారులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా మధు కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఎఐవైఫ్ జిల్లా కన్వీనర్ కె. శ్రీనివాస్, వ్యవసాయకార్మిక సంఘము నాయకుడు వెంకటరావు రమేష్, సిపిఐ నాయకులు కోవడయ్య , వెంకటరావు లక్ష్మణ్ అనేకమంది భీమోలు పట్టదారులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణ కాపురస్తులు **ఆకుతోట వెంకటేశ్వర రావు గారి కుమారుడు సతీష్ కుమార్** ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటకు దాని యజమానుల నుండి క్రయ అగ్రిమెంట్ పొంది వున్నారు. ఈ దిగువ పేర్కొన్న ఆస్తికి సంబంధించి సాధారణ ప్రజలలో ఎవరైనా సభ్యునికి ఏదైనా హక్కు, శీర్షిక, దావా లేదా ఆసక్తి ఉన్నట్లయితే వారు అటువంటి క్లెయిమ్ యొక్క వివరాలను డాక్యుమెంట్ల కాపీలు మొదలైన వాటితో పాటు క్రింద సంతకం చేసిన వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 7 రోజుల వ్యవధిలో అందించవలసి ఉంటుంది. లేనిపక్షంలో అటువంటి దావా/లు లేదా అభ్యంతరాలు ఏవైనా ఉంటే రద్దు చేయబడినట్లు మరియు/లేదా ఎప్పటికి విడుదల చేయబడినట్లుగా పరిగణించబడుతుంది. తదుపరి అభ్యంతరాలు, లేవనెత్తినట్లయితే స్వీకరించబడదు.

ఆస్తి షెడ్యూల్

తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు సబ్.డి., చేరిన నిడదవోలు మండలం, నిడదవోలు మున్సిపల్‌లోని నిడదవోలు పట్టణం తాలూకు సర్వే నెం.299 లో డోర్ నెం.10-2-20 గల చ.గ. 105 స్థలమునకు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి.
తూర్పు : చోటే జాన్ బేగం గారి ఇంటి భాగం, **దక్షిణం** : మెంటే విజయదేవి గారి ఇల్లు, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : మున్సిపల్ రోడ్డు.

MD. మెహబూబ్, B.Com. B.L.,
అడ్వకేట్, నిడదవోలు.
స్థలం : నిడదవోలు
తేది : 22.07.2023
ఫోన్ : 89191 64264

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ
E.A. 42/2023; E.P. 47/2022 in O.S. 524/2016
Between:
పాటి ఆదినారాయణ (Died) వగైరాలు ...పిటీషనర్స్ / డిక్రీ హోల్డర్స్
మరియు
పొట్టూరి రంగరాజు (Died) వగైరాలు ...రెస్పాండెంట్లు / జడ్జిమెంట్‌డెట్టార్స్
R_2 : **పొట్టూరి రాజేశ్వరి**, W/o. (లేటు) రంగరాజు వయస్సు 60 సం॥లు, డో.నెం. 2-162/A, మట్లపాలెం గ్రామం, జి. వేమవరం పంచాయితీ, తాళ్ళరేవు మండలం.
R_3 : **పొట్టూరి శ్రీను**, S/o. (లేటు) రంగరాజు వయస్సు 44 సం॥లు, డో.నెం. 2-162/A, మట్లపాలెం గ్రామం, జి. వేమవరం పంచాయితీ, తాళ్ళరేవు మండలం.
R_4 : **పొట్టూరి అంజిబాబు**, S/o. (లేటు) రంగరాజు వయస్సు 42 సం॥లు, డో.నెం. 2-162/A, మట్లపాలెం గ్రామం, జి. వేమవరం పంచాయితీ, తాళ్ళరేవు మండలం.

పై నెంబరు E.A. No. 42/2023లో JDr వారసులుగా మిమ్ములను చేర్చమనే పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ పిటీషన్ **ది. 10-08-2023 సం॥ తేదీన** వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై పిటీషన్ తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన మండలం, పాత బస్టాండు దగ్గర వెంకటేశ్వర కాలనీ, డో.నెం. 24-8-125/3 రు కాపురస్తులు చింతలపూడి వెంకటేశ్వరరావు గారి కుమారుడు చింతలపూడి సత్తిబాబు అలియాస్ సతీష్ గారు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.., నా యొక్క ఆస్థికి (భూమి) సంబంధించిన ది.30-06-2014వ తేదీన యానం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్ట్రీ కాబడిన **దస్తావేజు నెం. 539/2014 ను** తీసుకుని ది.12-07-2023వ తేదీన మా ఇంటి నుండి జగన్నాథపురం బ్రిడ్జి దగ్గరలో గల జిరాక్సు షాపుకు జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చింతలపూడి సత్తిబాబు అలియాస్ సతీష్
తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం. 24-8-125/3, వెంకటేశ్వర కాలనీ, కాకినాడ. సెల్: 98489 79992

పాస్‌పోర్టు పడిపోయినది

తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ ఉగ్గంపేట గ్రామ పంచాయతీ నామవరానికి చెందిన **టి. అరుణ, భర్త: రవికుమార్** చెందిన పాస్‌పోర్ట్ పడిపోయినది. **పాస్‌పోర్ట్ నెం. S6412201.** ఎక్స్పైరి డేట్. 03-12-2028. నామవరం నుండి మోరంపూడి జంక్షన్ సెంటర్‌కు జిరాక్స్ తీయించేందుకు వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

టి.అరుణ, భర్త: రవికుమార్,
నామవరం, డి-బ్లాక్, డో.నెం. 4-416,
ఉగ్గంపేట పంచాయితీ, గౌతమి నగర్,
రాజమహేంద్రవరం రూరల్
సెల్ : 99857 90453

ప్రకటన

నా క్లయింటు అయిన **మేడిశెట్టి అనూష, భర్త: దంగేటి ఆంజనేయులు,** యర్రమట్టిపురం గ్రామము, చెల్లురు శివారు, రాయవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వారు ఇచ్చిన Instructions ప్రకారం ఇచ్చు ప్రకటన.

నా క్లయింటు అయిన మేడిశెట్టి అనూష గారికి ది.26-05-2023న దఖలు పడిన **దస్తావేజు నెం. 3006/2023** ద్వారా రామచంద్రాపురం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు అయిన గిఫ్ట్ డీడ్ దాఖలా ఆస్తి కుదువపెట్టి అప్పు తీసుకొనే నిమిత్తం హౌసింగ్ ఫైనాన్స్ వారిని సంప్రదించగా నా క్లయింటు భర్త యొక్క తాత గారు అయిన దంగేటి వీరన్న గారు వారి యొక్క కుమారులైన దంగేటి ఆదినారాయణ, దయేశ్వరరావు, జీవానందం లను వారి కుటుంబ సభ్యులుగా విడిచి 1986లో మరణించినారు. సంబంధిత రెవెన్యూ శాఖ వారు దంగేటి వీరన్న గారి Death & Family Member Certificate జారీ చేసినారు. మా క్లయింటు చెల్లూరు నుండి రాజమండ్రి ప్రయాణము చేయునప్పుడు పై సర్టిఫికెట్లు **ది.07-07-2023న బస్సులో పడి పోయినవి.** కావున ఆ సర్టిఫికెట్లు ఎవరికైననూ దొరికినను మరియు వారి కుటుంబ సభ్యులు పై వారు గాక మరెవ్వరైననూ కుటుంబ సభ్యులుగా క్లయిము చేయుచున్న ఎడల ఈ నోటీసు ప్రకటితమయిన 7 రోజులలో ఈ క్రింది అడ్రసుకు వ్రాత పూర్వకంగా తెలియపరచగలరు.

ఎన్. రవిశంకర్
అడ్వకేట్, రాజమండ్రి. సెల్: 94403 24108

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు వారి దివ్యసముఖమునకు :: అమలాపురం
O.S.No. 2/2022
బిట్వీన్:
ఆరుమిల్లి నాగ ప్రసూనాంబ ...వాది
AND
లిఖితపూడి బాలారత్నం అండ్ అదర్స్ ...ప్రతివాదులు

పేపరు ప్రకటన

డి-1: లిఖితపూడి బాలారత్నం, భర్త: వెంకట గోపాల స్వామి, హిందు, గృహిణి, వయస్సు 67 సం॥లు, R/o. కాకినాడ.

పై నెంబరు దావాలో ఓ.ఎస్.నెం. 2/2022 లో 1వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా 1వ ప్రతివాది అయిన మీకు తెలియపరుచు చున్నాము. వాయిదా **ది.31-07-2023వ తేదీన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టులో హాజరై మీయొక్క అభ్యంతరములు తెలియపరచుకోవలెను.** లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా తేదీ : 31-07-2023
సమయం : 10:30 ని॥లకు

Sri K.MALLAPURAJU
Sri K.S.SRIRAM
Advocates, Amalapuram.

ప్రకటన

ది.03-07-2023వ తేదీన **జగ్గర్లపూడి కోటయ్య,** తండ్రి: అచ్చుతరామయ్య (లేటు), అను నేను రాజమహేంద్రవరం మున్సిపాలిటీలో నివసిస్తున్నట్టి న్యాయవాది వృత్తి కొనసాగిస్తున్నట్టి గతంలో **ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం** ద్వారా ఐదు సంవత్సరాల **లా కోర్సు** 2015 నుండి 2020గా **రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా, కాకినాడ** మరియు **ఆల్ సెయింట్స్ క్రిస్టియన్ లా కాలేజి నుండి మాస్టర్ లా కోర్సు (బిజినెస్ లా)** 2020 నుండి 2022 విశాఖపట్నం చదువులు చదువుకొని ఉండి **న్యాయవాదిగా ఏ.పి. బార్ కౌన్సిల్ వారిచే (ఎన్‌రోల్‌మెంట్ నెం. AP/1218/2020)** గా న్యాయవాది లైసెన్సు పొంది ఉండి దర్మిలా **ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ పరీక్ష నందు ఉత్తీర్ణత సాధించి పర్మినెంట్ లైసెన్స్** పొంది **ఏ.పి. హైకోర్టు నందు విశాఖపట్నం బార్ అసోషియేషన్, రాజమండ్రి బార్ అసోషియేషన్ నందు పేరు నమోదు చేయించుకొని సభ్యత్వం పొందియున్నాను.** తదుపరి జిల్లా కోర్టులు నందు అలాగే సీనియర్ సివిల్ జడ్జి వార కోర్టులు, జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో సివిల్ మరియు క్రిమినల్ కేసులను క్లయింట్లు కోరిక మేరకు వారు చెప్పిన విధంగా మరియు జ్యుడీషియల్ నిబంధనలు పాటిస్తూ నేటి వరకూ యావత్తు విధులు నిర్వహించుచున్నాను.

న్యాయవాది వృత్తిలో ఎక్కువ పోటీతత్వం ఉన్నందున న్యాయవాద వృత్తిలోని కొంతమంది మరియు ఇతర వ్యక్తులతో కలిసి కుట్రపూరితంగా నాపై అనేక అభియోగములు అనగా నేను లా చదువుకొనలేదని, నాకు ప్రాక్టీసు లైసెన్సు కూడా లేదని దుష్ప్రచారం చేయుచు, నాయొక్క వృత్తికి ఆటంకం కలిగించుచూ నా క్లయింట్సుకు నాకు మధ్య తగాదులు వచ్చులాగాన ప్రయత్నము జరుపుచున్నారని తెలియవచ్చినందున పత్రికా ముఖముగా ఈ ప్రకటన ఇచ్చుచున్నాను. గాన, ఎవరికైననూ ఏదైనా అభ్యంతరములు ఉన్నచో అనగా నా వృత్తి గురించి నేరుగా వివరణగా లిఖితపూర్వకంగా సమాచారము అడిగినచో వెనువెంటనే తిరిగి పూర్తి సమాధానం ఇవ్వగలవాడను. అట్లు కాకుండా నాపై లేనిపోని దుష్ప్రచారము జరిపినచో వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్య కోర్టు వారి ద్వారా వారిపై తగు చర్యలు తీసుకొందునని వివరణ ఇచ్చుటయే కాక ఈ పేపరు ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియపరచడమైనది.

జగ్గర్లపూడి కోటయ్య
B.A.LL.B., L.L.M.,
Enrollment No. AP/1218/2020
న్యాయవాది, రాజమండ్రి. సెల్: 77939 71643